# ★ కొత్తరస్తా ★

**శవికొండల వేంకటరావు**

అది అమావాస్య అసురసంజ ఘడియ లవటంచేత, పడమటకు వాలిపడే ఎఱ్ఱటి పెద్దబింబం, ఆకాశాన్ని, సూర్యునిదే అని నిర్ధారించడానికి అవకాశం వుంది కాని, లేకుంటే పూర్ణచంద్రమేమో అనే అని వుందును. అంత చల్లగాను, అంత ఎఱ్ఱగాను, అంత పెద్దదిగాను, అంత దర్శనీయంగాను వుంది నాటి అస్తమానారుణ బింబం.

ఆ దిశ మఱి వెలుగులేదు. మేఘం లేదు. అంతా అడ్డులేని దిఙ్మండలాకాశం. ఐతే గోదావరి నీటిమీదుగా ఈవలి గట్టునుండి నేను చూస్తున్నాను అంటే రాజమహేంద్రవరపు గట్టునుండి. కనుక ఒక్క సూర్యబింబమే కాకుండా యింకా యేవో కొన వచ్చాయి. కెరటాలు, లంకలు, ఆ మధ్యను తెరచాపను పోయే నావలు, ఒకటేమిటి అవీ ఇవీ సుందరంగా నున్నాయి కష్టమన్నది తోచడంలేదు. అంతా తనంతటదే జరిగిపోతూన్నట్టుంది. ఈ జీవితమంతా స్వయముగా ఉత్తీర్ణమౌతూవున్నట్టు అగుపించింది ఆ ఘడియప్పుడు. నీళ్లుముంచే పణతి, కాళ్లు కడిగే కోడె కాడు ఒకేలాంటి విలాసంతో ఉన్నట్టున్నారు.

ఆయాసమన్నది ఎక్కడా కనిపించడం లేదు. చెమట తనంతన పోస్తూవుంది. గాలి తనంతన వీస్తూవుంది. బయటపడ్డ బండల యొక్క అనగారాళ్లయొక్క అరుదుల అరుదలగా లేకుండా నీటి తుంపర యదృచ్ఛ తడుపుతూవుంది చిమ్మటగొట్టం కొట్టినట్టు. దూరాన్ని నీరాడుతూ వున్నట్టు ఆవలిగట్టు నీటివంచ పచ్చిక లున్నాయి. దృశ్యం బహురమ్యంగానుంది, యీవలివైపు నుంచి ఆవలివైపు కంటా చూస్తూ వుంటే. అందులోను ఆ నిలిచి పడుతూవున్న ఒంటిపాటు అరుణాస్తమయ బింబముందే మఱీ విడ్డూరమనిపిస్తూవుంది అటువంటప్పుడు కలవరపాటు అసంభవం!

అలా క్రిందకుపడ్డాడు సూర్యుడు. అనగా అస్తమించాడన్నమాట. ఇలా చూచాను వెనుతట్టు. నేనునించున్న గట్టు నే ఒకతురాయి మొక్కఎఱ్ఱగాపూచి ఎక్కడా ఆకులేక వింత గొల్పుతూ వుంది వేసంగిలో. ఆ చెట్టును చూస్తూ దానిక్రింద అసలు ఒక గుడిసె ఉండేదే! ఏమైంది? చెప్మా! అని అనుకున్నాను. అలా అలా చూడ్డంలో, పెక్కు గుడిసెలు అక్కడ అదివఱదాకా ఉండేవి కూడా లేకుండా, గోడలుపడి కొన్ని, తడికలు పడి కొన్ని, అతి నిశ్శబ్దంగా కానుపించింది ఆ స్థలం ఆ స్థలంలో ఈ చెట్టు ఒకటే చైతన్యంతో కూడి, వేసంగికి విస్తరించును, తన బుజబర్మం తాను నెఱపుతూ వుంది.

నేనున్ను ఎఱుకున్నవానిలాగ ఆ చెట్టు వంకకు వెళ్లాను. ఇది లేక పోయినా ఆవంకకు ఎందుకువెళ్లానా అని అనిపించింది ఈ తరువాత. కాని ఆ నిమేషమప్పుడు అప్రయత్నంగా అటువైపు నా అడుగులు సాగినాయి చెట్టంతా ఎఱ్ఱగావుంది. తురాయి చెట్టు అది. ఆ చెట్టుక్రింద మఱి

(౨౦-వ పేజీ చూడండి)





ఆంధ్ర ఏజెంట్లు: మెసర్సు, ఎ. ఆర్. ట్రేడ్ ఏజెన్సీస్, విజయవాడ.

## అసమర్థుని ఆత్మకథ

తెలుసుకోవాలని నేప్రయత్నించలేదు.

*  *  *

కాలచక్రంలో ఐదు సంవత్సరాలు తిరిగాయి. ఈ మధ్యకాలంలో ప్రపంచంలో, మానవుల్లో, సంఘంలో, వ్యక్తుల్లో, మనసుల్లో, మమతల్లో అనేక మార్పులు కలిగాయి. కాని అమ్మకీ నాకూ మధ్య ఎట్టి మార్పూ కలుగలేదు.

అమ్మ నా సుఖంకోసం ప్రయత్నిస్తూనే వుంది.

నన్ను నేను విమర్శించుకుంటూనే వున్నా—

శాంత యిప్పుడు ఇద్దరుబిడ్డల తల్లి.

నేను పాతికేళ్ళ బ్రహ్మచారిని. ★

## వింబుల్డన్ టెన్నిస్

(5- పేజీ తరువాయి)

నుండి వచ్చిన మరోయువకుడు అయ్యర్. ఇతడు ఈ రంగానికి కొత్త. దక్షిణఇంగ్లాండ్ టూర్నమెంటులో గెలిచి వింబుల్డన్‌కు ప్రవేశార్హత సంపాదించుకువచ్చాడు. తొలి రౌండులో అయ్యర్, బ్రిటిష్ ఆటగాడు వి. జె. కేటన్‌తో వరుసగా మూడు సెట్లూ గెలుచుకున్నాడు. (6-4, 6-3, 12 10). రెండో ఘట్టంలో ఇతడి ప్రత్యర్థి సీడెడ్ ఆటగాడు (నెం 7) కర్ట్ నీల్సన్ (డెన్మార్క్). పదిహేడేళ్ళ అయ్యర్ ఈ ఘట్టంలో డేనిష్ చాంపియన్ నీల్సన్‌ను, ఓడించలేకపోయినా, మొత్తానికి, ఒక సెట్ గెలుచుకోగలిగాడు. (10-8) మిగతా మూడు సెట్లూ నీల్సన్ 6-1, 6-2,6-1 తో గెలిచాడు.

పురుషుల సింగిల్స్ పోటీలలో క్వార్టర్ ఫైనల్ ఘట్టానికి వచ్చినది. ఒకే ఒక్క యూరపియన్. అతడు, స్వీడిష్ చాంపియన్ ష్మిట్. మిగతా వారిలో నలుగురు ఆస్ట్రేలియన్‌లు ముగ్గురు అమెరికన్లు. సెమీఫైనల్‌కు హోడ్, రోస్వాల్, అమెరికన్‌లు హామ్ రిచర్డ్‌సన్, విక్ సీక్సాస్ తేలారు. ఇందులో నెం 1 సీడ్ హోడ్ 6-4, 6-3, 6-4 తో రిచర్డ్‌సన్‌ని, ద్వితీయుడు కెన్ రోస్వాల్ 6-3, 3-6, 6-3, 6-3 7-5 తో విక్ సీక్సాస్‌ను ఓడించారు. అక్కడితో వింబుల్డన్ ఛాంపియన్‌షిప్ కోసం తొలిసారిగా హోడ్, రోస్వాల్‌లు పోటీకి నిలబడటం జరిగింది మొదటి సెట్ రోస్వాల్ 6 4 గేముల తో గెలుచుకున్నాడు. ఆ తరువాత హోడ్ విజృంభించాడు. శక్తిసామర్థ్యాలు అమోఘమైన ప్రతిభ చూపించి వరుసగా మూడు సెట్లూ తద్వారా ఛాంపియన్‌షిప్ గౌరవం సంపాదించుకున్నాడు (6-2, 7-5, 6-4 )

స్త్రీల సింగిల్స్ ఛాంపియన్‌షిప్ అమెరికన్ యువతి మిస్ షర్లీ ఫ్రైసాధించింది. 50 నిముషాలు జరిగిన పోటీలో ఈమె బ్రిటిష్ యువతి ఏంజెలా బక్స్టన్‌ను రెండుసెట్లలో (6-3, 6-1) ఓడించింది. అమెరికా యీ చాంపియన్‌షిప్ 13 సార్లు సాధించింది. కాని, బ్రిటన్‌కు 1931 తరువాత నేటివరకూ, నేడూకూడా లభ్యంకాలేదు. ఆనాటి చాంపియన్ డరోతీరౌండ్ ఈపోటకి పత్రికా విలేఖరిగా హాజరయినది.

పురుషుల డబుల్స్‌లో ఛాంపియన్‌షిప్ ఆస్ట్రేలియాకే లభించింది హోడ్ రోస్వాల్‌ల జంట 7-5, 6-2, 6-1 తో ఇటాలియన్ జంట సిరోలా, పీట్రాంజలీలను ఫైనల్‌లో ఓడించారు. కృష్ణన్, నరేష్ కుమారులు ఈ పోటీలలో మూడవ ఘట్టం వరకు వచ్చారు. అందులో అమెరికన్ జంట రిచర్డ్‌సన్, విక్‌సీక్సాస్‌లు 5-7 6-3, 2-6, 6-2, 6-4 తో గెలిచారు.

స్త్రీల డబుల్స్‌లో ఏంజెలాబక్స్టన్ (బ్రిటన్) ఆల్తీగిబ్సన్ (అమెరికా) కలసి ఆస్ట్రేలియన్ జంట ఫ్రైముల్లర్, సీనీలపై గెలుపొందారు (6-1, 8-6 )

మిక్సెడ్ డబుల్స్‌లో సీక్సాస్, మిస్ ఫ్రైలు 2-6, 6-2, 7-5 తో జి. ములాయ్, మిస్. గిబ్సన్‌లపై గెలుపొందారు. ★

## కొత్తరస్తా

(12-వ పేజీ తరువాయి)

నల్లటి చీకటి తప్ప వేరేదేమీ ప్రాకే యొత్తు కంచిత్తూ లేదు. ఆ చెట్టుక్రింద ఒక యెత్తుప్రదేశం మీద చేరుక ఆలా కూర్చున్నాను, యాదాలాపంగా చుట్టుపట్ల నిశ్శబ్దంలో నా నిశ్శబ్దాన్ని లయం గావిస్తూ.

అంతలో ఒక శబ్దం వినిపించింది. అది ఒక నల్లని గునపంపోటు. ఆ చెట్టుయొక్క వేటుమీద ఒక నల్లని మగమనిషి వేస్తూ వున్నట్టయింది చీకట్లో నా చూపుకు. పైని పువ్వులూ అసలు ఎట్టిదైనా చీకట్లో నల్లగా వుంది ఎట్టినసం చీకట్లో నలని మయంగా మారుతుంది కాబోలు - రెండో దెబ్బకు నామీద ఒక పువ్వు పడింది. అప్పుడు విశేషంగా చకితుణ్నై పరకాయించి చూచాను ఆ పువ్వును...అది ఎఱ్ఱని తురాయి పువ్వు. ఆ చెట్టునుండి రక్తపుచుక్కలా అది రాలి పడింది. అది రాలడానికి కారణం ఆఘాతమే లేకుంటే వసంతంలో పూచిన తురాయి పువ్వు అంత చులాగ్గా పడదు.

"ఏమిరా? చెట్టును పడకొడుతున్నావు?" అని అడిగాను పువ్వును ఇంకా పైకి ఎత్తుతూ.

వాడు "ఈచెట్టు ఎందుకండి ఇక్కడ మనుష్యులు లేనప్పుడు?" అని అడిగాడు. "నేను మనిషిని కానా?" అని అన్నాను. "మీరూ మనుష్యులే? చీకటే మనిషే!" అని ఎత్తిపొడిచాడు వాడు. ఎత్తిపొడుస్తూ "లెగండి! అది ఇలా వస్తుంది." అని అన్నాడు. 'ఎవరా!' అని ఆ ప్రక్కకు చూచాను కొంచెం తొలగుతూ!

అదొక నల్లని ఆకారం! వాని పెళ్లాం కానోపు! కాకుంటే 'అది' అని అని వుండడు. ఏదో పేరె వ్యవహరించి యుండును. ఆమె యొక్క అసంస్కారపు తలకట్టుమీద ఒక చిన్న తట్ట నెత్తుకుని వస్తూ, ఆ తట్ట వానిముందు దించుకుని "నేనీ పొయి రాళ్లు తట్టలోకి పెర్చ గలిగాను ఇంత సేపూ! నీవు ఎంత వేటు కొట్టగలిగావు? అని అడిగింది. వాడు దానికి జవాబుగా "ఈయన అడ్డొచ్చాడు. లేకుంటే ఈ పాటికి చెట్టు పడి యుండును" అన్నాడు అంటూ మరో దెబ్బ వేశాడు ఆ చెట్టు మొదట్ని. చెట్టు జలజలలాడుతూ మరో రెండు పువ్వులు రాల్చింది ఆ రెండు పువ్వులూ తాను ఏరుకొని ఆ యువతి, తన రెండు చెవుల రెండు కమ్మల్లోను పెట్టుక మురిసిపోతూ "మరో దెబ్బెయ్యరా!" అంది.

నేను తప్పుకున్నాను కాని ఆ మూడో దెబ్బకు చెట్టు చెట్టుకూలి ఎన్నో పువ్వులు విరజిమ్ముతూ పడింది ఆ యిరువురి మీద. "బాబోయి!" అన్నారు ఇరువురూ కూడా ఒక ఎలుగున వాళ్ళమీద చెటూ చెట్టూ పడిందనుకొని ఏమిరా? ఏం జరిగింది?" అని అడిగాను. ఆ యిరువుర్నీ చీకట్లో రూపం పోల్చలేక పోయానుకాని గొంతుక లిద్దతీని ఏకమైనట్టు పోల్చాను. వాళ్లిద్దరూ "మాకేం జరుగలేదు. మామీద పువ్వులే పడ్డాయి. మీకేమైనా అపాయం వాటిల్లిందేమో గాని?" అని అనుకుంటూ బుజాన్ని గునప మేసుకు వాడు, తట నెత్తి నేట్టుకు అదీ వెళ్లిపోయా.

—ఇక చీకటి ఒకటే మిగిలింది. చీకట్లో నేనూ ఆ పడిపోయిన చెటూ మిగిలాం. నేనూ వెళ్లి పోయాను మరి కొంచెం సేపులో. ఆ పడిపోయిన చెట్టు మాత్రమే మిగిలింది ఆ చీకట్లో మరింక!

"పడిపోయిన చెట్టు! అది చిగురించదా? మళ్ళి వసంతానికైనా అది పూలుపూయదా?" ఇదీ నా ఆలోచన. కాని పురపాలక సంఘంవారు ఆ స్థలాన్ని యావత్తూనున్న సమస్థలం చేయటంలో, చెట్టును పువ్వుల్ని అగ్నితో అంటించి, ఆ బూడిదను బోడి గోడల్ని అంతనూ ఒకే మట్టానికి తెచ్చి రస్తా చేశారు.

ఆ రస్తా యే నాటికీ పంటలో ప్రజకు కొత్తరస్తా అయింది. ★

కోక్కొకశాస్త్రము - పుస్తకం రు. 5/-
మీ అభిమాన సినీతారలు
20 ఫొటోలు రు. 2/- 100 ఫొటోలు రు 8/-
PARADISE AGENCY, Choolai Madras.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at
The Andhra Patrika. Press. 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad.